మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట

### జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్

**గద్వాల్ ప్రతినిధి నవంబర్ 3 ప్రభాతవార్త:** సాదారణ ఎన్నికల సందర్భంగా గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ కుమార్ ఝా (ఐఆర్ఎస్) శుక్రవారం నియమితులయ్యారు. ధరూర్ మండలం రేవులపల్లి జెన్కో అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రీతిరాజ్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వ్యాయ పరిశీలకులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో సమన్వయం తో ఎ న్నికలు సజావుగా నిర్వహించాలన్నారు. ఎన్నికల వ్యాయానికి సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే పోన్ నెంబర్ 9391398713 కు సంప్రదించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కలెక్టర్‌తో పాటు చీర్ల శ్రీనివాస్ రెవెన్యూ, నోడల్ అధికారి గోవిందయ్య తదితరులు ఉన్నారు.



## ఆసరా పించన్ రూ.5వేలకు పెంచుతాం..

### కాంగ్రెస్ ఇచ్చింది రెండు వందలే

### హన్వాడ మండలంలో పర్యటించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 03 ప్రభాతవార్త :** ఆసరా పింఛన్లు అప్పుడు కాంగ్రెస్ హయాంలో రూ. 200లు ఇచ్చారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు రూ. 2016 అందజేస్తున్నామని త్వరలో రూ. 5016కు పెంచుతామని ఎక్సైజ్‌శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హన్వాడ మండలం అత్యకుంట తండాలో మంత్రి పర్యటించారు. రోడ్‌షోలో భాగంగా తండాలో ప్రసంగించారు. గతంలో కరెంటు లేక పొలాలు ఎండిపోయేవని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆ కష్టాలు తీరాయన్నారు. 3 గంటల కరెంటు చాలని అన్న కాంగ్రెసోళ్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఎవుసం బాగుండాలంటే మళ్లీ బిఆర్ఎస్ సర్కారే రావాలని కోరారు. ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయనిర్మల రమణారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటయ్య, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ లక్ష్మయ్య, ముడా డైరెక్టర్ బాలయ్య, మాజీ ఎంపిపి శేఖర్, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ కృష్ణయ్యగౌడ్, పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు మన్సూన్, గౌడ సంఘం జాతీయ నాయకుడు వట్టికూటి రామారావు, సర్పంచ్ సుగుణ రాందాస్ పాల్గొన్నారు.



## అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల..

### నోటీస్ బోర్డులో ప్రదర్శనతో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

### నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 03 ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి శుక్రవారం ఉదయం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గం 73 రిటర్నింగ్ అధికారి రాంచందర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గం.ల నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రకటించారు. నారాయణపేట ఆర్ఓ కార్యాలయంలో నోటీస్ బోర్డులో ఎన్నికల గెజిట్‌ను ప్రదర్శించారు. నారాయణపేట 73 అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ల దాఖలుకు నవంబర్ 10 చివరి తేదీగా ప్రకటించారు. ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఆదివారం 5వ తేదీన ప్రభుత్వ సెలవు కావడంతో ఆదివారం నామినేషన్లు స్వీకరిం చబడవు. నవంబర్ 13వ తేదీన ఉదయం 11 గం.ల నుండి పరిశీలన జరుగుతుందని గెజిట్‌లో పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ చేసుకునేవారు నవంబరు 15న మధ్యాహ్నం 3గం.లలోపు అభ్యర్థి చేత రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుంద`న్నారు. నవంబర్ 30వ తేదీన ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని గెజిట్‌లో పేర్కొన్నారు.




## కల్వకుర్తి నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తా...

- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా కల్వకుర్తిని తయారు చేస్తా...
- కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా వలసలు...

**కల్వకుర్తి, నవంబర్ 03 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తానని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కల్వకుర్తి నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో ఆయన నివాసంలో శుక్రవారం తలకొండపల్లి మండలం చుక్కాపూర్, చెన్నారం, మాడ్గుల మండలం ఆర్కపల్లి, దోడ్లపహాడ్, పల్లె తండా, సంత్రకుంట తండా, జలువంపుతండా, చౌటకుంటతాండ, ఆమనగల్లు మున్సిపాలిటిలోని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలన్నారు. నవంబర్ 30న నిర్వహించే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తి ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత ఎమ్మెల్యే నిర్లక్ష్య ధోరణి వల్ల విద్య, వైద్యం అందకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రోజు రోజుకు వలసలు పెరిగాయని, ప్రభుత్వంపై, ఎమ్మెల్యేపై నియోజకవర్గ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## జిల్లాకు వచ్చిన భారతీయ ఎన్నికల సంఘం అబ్జర్వర్ అభిషేక్ దేవాల్..

### కర్ణాటక చెక్‌పోస్టు తనిఖీ..ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 03 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల సందర్భంగా భారతీయ ఎన్నికల సంఘం ప్రతి జిల్లాకు అబ్జర్వర్లను నియమించిన సందర్భంగా జిల్లాకు వ్యయ పరిశీలకులుగా అభిషేక్ దేవల్‌ను నియమించింది. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వ్యయ పరిశీలకులతో కలిసి మక్తల్ మున్సిపాలి టీలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నిర్వహిస్తున్న వాహనాల తనిఖీని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా తనిఖీ సమయంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని అడిగి తెలుసుకున్నారు. అనుమానం కలిగిన వాహనాలను కాకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాల న్నారు. ఒకే దగ్గర నిల్చొని కాకుండా వివిధ రకాల స్థలాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. తనిఖీ నిర్వహణ సమయంలో తప్పనిసరిగా విడియో రికార్డు చేయాలన్నారు. తనిఖీ సమయంలో పట్టు బడ్డ డబ్బు, మద్యం ఇతర వస్తువులను అక్రమ కట్టడాలను అరికట్టాలని సూచించారు. అనంతరం అంతర్ రాష్ట్ర అంతర్ జిల్లా చెక్‌పోస్టును పరిశీలించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే వాహనాల తనిఖీ వివరాలకు సంబంధించిన దేశన్ని పరిశీలించారు. చెక్‌పోస్టు దగ్గర తనిఖీ సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. చెక్ పోస్టులో మొత్తం ఆరుగురు సిబ్బంది ఉన్నారని నిరంతరం వాహనాలను తని ఖీ నిర్వహిస్తారని ఎస్పీ యోగేష్ గౌతం తెలిపారు. ఇప్పటివరకు తనిఖీ సమయంలో డబ్బు, మద్యం లాంటివి ఏమైనా పట్టుబడటం జరిగిందని వాటి వివరాలు తెలుసుకున్నారు. పట్టుబడ్డ డబ్బును గ్రీవెన్స్ కమిటికి అందించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో మొత్తం 8 చెక్ పోస్టులను ఏర్పా టు చేయడం జరిగిందని ప్రతి చెక్‌పోస్టు దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఎక్సైజ్ ఎస్పీ నర్సింహారెడ్డి, పోలీస్, ఎక్సైజ్, ఆర్‌టిఓ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల వ్యయ పరిశీలకులకు స్వాగతం పలికిన ఎస్పీ

**వనపర్తి క్రైం,నవంబర్ 3,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమకమైన ఐ.ఆర్.ఎస్ రాజేంద్రసింగ్‌కు శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన ప్రణాళిక,ప్రొఫైల్‌ను ఆయన పరిశీలించారు.ఎన్నికల వ్యయ పరిశీలకులు వనపర్తి నియోజకవర్గానికి ఏర్పాటు చేసిన వ్యాయ కమిటీని పరిశీలించి ఇప్పటి వరకు సీజ్ చేసిన వివరాలు,ప్రకటనలకు సం బంధించిన అంశాలను పరిశీలించారు.ఆయన వెంట పోలీస్ అధికారులు ఉన్నారు.


రాజేందర్ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి

# కాంగ్రెస్,బిజెపికి అసమ్మతి సెగ...

### కాంగ్రెస్ లో చిన్నా రెడ్డి,మేఘా రెడ్డి వేరువేరుగా సభలు,సమావేశాలు
### బీజేపీలో టికెట్ రాని అభ్యర్థుల
### అసంతృప్తి పట్టించుకోని ఆయా పార్టీల అధిష్టాన నేతలు
### ఇబ్బందుల్లో వనపర్తి నియోజకవర్గ అభ్యర్థులు

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 3,ప్రభాతవార్త :** ఎన్నికల నామినేషన్ దాఖలు మొదలు కాబోతున్న సమయంలో అభ్యర్థులో టెన్షన్ మొదలయింది.ప్రచారంలో తామే ముందుండాలని భావించిన ఆయా పార్టీల అభ్యర్థులకు సొంత పార్టీ నుంచే అసమ్మతి రావడంతో వారి వ్యవహారం తలనొప్పిగా మారింది.కక్కలేక..మింగలేక ఎవరికీ వారే రావడంతో వారి వ్యవహారం తలనొప్పిగా మారింది.కక్కలేక.. మింగలేక ఎవరికీ వారే మీటింగ్‌లు ,ప్రెస్ మీట్ లు పెట్టి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్,బీజేపీ నుంచి టికెట్ ఆశించి భంగపడిన నేతలు ఆయా పార్టీల అధిష్టానం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. దీంతో టికెట్ వచ్చిన అభ్యర్థులకు సహకరించిన పరిస్థితి ఏర్పడింది.అధిష్టానం పునరాలోచన చేయాలని టికెట్ రాని అభ్యర్థులు ఆశిస్తున్నారు.ఇదిలా కొనసాగితే కాంగ్రెస్,బీజేపిలో నష్టం జరిగి అధికార పార్టీకి మేలు జరిగే అవకాశం లేకపోలేదని పలువురు చర్చించుకుంటున్నారు.

**కాంగ్రెస్ లో ఎవరికి వారే సభలు,సమావేశాలు..**

కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం వనపర్తి నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి చిన్నారెడ్డి,నియోజకవర్గ నేత మేఘారెడ్డి దరఖాస్తు చేసుకోగా,పార్టీ అధిష్టానం మాత్రం చిన్నారెడ్డి వైపే మొగ్గు చూపింది. దీంతో అప్పటివరకు తనకే టికెట్ వస్తుందని ఎందో ఆశ పెట్టుకున్న మేఘారెడ్డి తీవ్ర నిరాశకు లోనయ్యారు. మేఘారెడ్డి వెనక్కు తగ్గకుండా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభలు ఏర్పాటు చేస్తున్నారు.తనకే గెలిచే అవకాశం ఉందని,చిన్నారెడ్డి పెద్ద మనసు చేసుకొని తప్పుకోవాలని.అధిష్టానం పునరాలోచన చేయాలని మేఘారెడ్డి కోరుతున్నారు.వెంటనే ప్రస్తుతం ప్రకటించిన చిన్నారెడ్డిని మార్చి ఆ స్థానంలో తన పేరు ప్రకటించాలని.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్‌గా పోటీ చేస్తానని పేర్కొంటున్నారు.అయితే టికెట్ వచ్చిన చిన్నారెడ్డి కూడా మేఘారెడ్డికి దీటుగా సభ పెద్ద ఎత్తున నిర్వహించారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థిని ప్రకటించి వారం రోజులు గడుస్తున్న అసమ్మతి నాయకులను మాత్రం బుజ్జగించే పనిలో అధిష్టానం చేయటం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


వనపర్తి లో కాంగ్రెస్ నుంచి నిర్వహించిన సభలో మేఘా రెడ్డి


కాంగ్రెస్ నుంచి చిన్నా రెడ్డి నిర్వహించిన సభలో జనం

**బీజేపీ అభ్యర్థికి సైతం అసమ్మతి నేతల తలనొప్పి...**

వనపర్తి నుంచి బీజేపీ టికెట్ కోసం రెడ్డి వర్గం నుంచి అశ్వద్దామ రెడ్డి,అనుజ్ఞ రెడ్డి..బిసి నుంచి మాజి మున్సిపల్ వైస్ ఛైర్మన్ బి.కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ దరఖాస్తు చేసుకున్నారు. అయితే బీజేపీ అధిష్టానం మాత్రం అశ్వద్దామ అసహనానికి లోనయ్యారు.ఆయన వర్గీయులు జిల్లా బీజేపీ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకొని,నివాదాలు చేశారు.అలాగే బి.కృష్ణ మీడియా సమావేశం ఏర్పాటుచేసి అధిష్టానం నిర్ణయాన్ని తప్పు పట్టారు. బిసిలకు అన్యాయం చేశారని,ఇష్టం లేని వ్యక్తికి టికెట్ కేటాయించారని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రచారంలో దూసుకుపోతున్న నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిరంజన్ రెడ్డి ప్రచారంలో దుసుకెళ్తున్నారు.కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం జోరుగా చేస్తున్నారు.అధికార పార్టీకి ఎలాంటి తలనొప్పి తేకపోవడంతో ప్రచారం జోరుగా సాగుతుంది.ప్రతి పక్ష కాంగ్రెస్,బీజేపీ లో మాత్రం అసమ్మతి నేతల ఇబ్బందులు తప్పడం లేదు.


వనపర్తి లో జోరుగా ప్రచారం చేస్తున్న నిరంజన్ రెడ్డి

## ఆధునిక పట్టణంగా రూపుదిద్దుకుంటున్న వనపర్తి..

### విపక్షాలకు విజన్ లేదు ...
### మదిలో కల లేదు,కల్పన కూడా లేదు
### అభివృద్ధి ప్రజల కళ్ల ముందు
### కనిపిస్తున్నది..మరో సారి ఆశీర్వదించండి
### ఎన్నికల ప్రచారాన్ని
### నిర్వహించిన మంత్రి.నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 3,ప్రభాతవార్త :** విపక్షాలకు విజన్ లేదు..వారి మదిలో కల లేదు,కల్పన కూడా లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.నిరంజన్ రెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ఆయన పాలిటెక్నిక్ కళాశాలలో క్రీడాకారులతో కలిసి కాసేపు షటిల్ ఆడారు.అనంతరం జిల్లా కేంద్రంలోని 27వ వార్డు లో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దేవమ్మ,స్థానిక నాయకుల తో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వేగంగా అభివృద్ధి జరుగుతుందని. ప్రజలు గుండెల నిండా ఆశీర్వదిస్తున్నారని అన్నారు.నవీన,ఆధునిక పట్టణంగా వనపర్తి రూపుదిద్దుకుంటున్నదని.జరుగుతున్న అభివృద్ధి ప్రజల కళ్ల ముందు కనిపిస్తున్నదని పేర్కొన్నారు. వందేళ్ల భవిష్యత్ లక్ష్యంగా వనపర్తి పునాదులు నిర్మించామని.. అనేక ఉన్నత విద్యాసంస్థలను తీసుకువచ్చామని..మరిన్ని విద్యా సంస్థలు తీసుకురాబోతున్నామన్నారు.పశువైద్య కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ హామీఇచ్చారని..ప్రభుత్వం ఏర్పాటు కాగానే దానిని ఏర్పాటు చేసి తీరుతామని హామీ ఇచ్చారు.జరుగుతున్న అభివృద్ధి ముందుకు తీసుకువెళ్లేందుకు మరోసారి అండగా నిలిచి ఆదరించాలని..ముఖ్యమంత్రి ఆశీస్సులతో వనపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెడతానన్నారు.నియోజకవర్గంలో తాగునీరు,సాగు తారు, కరంటు,రహదారులను నిర్మించామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ప్రతినిధి వంగూర్ ప్రమోద్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్ మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్,నందిమల్ల అశోక్,మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు నరసింహ,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ పోతుల పల్లి రాజు,కౌన్సిలర్లు కంచె రవి,పాకనాటి కృష్ణయ్య,జంపన్నా,పుట్ట పాకుల మహేష్,నాగన్న యాదవ్,భాష్య నాయక్,నాయకులు మురళి సాగర్,రవి, బీరయ్య,ఇమ్రాన్,నందిమల్ల సుభాష్,శివ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి.నిరంజన్ రెడ్డి

## నవంబరు 30 వరకు యజ్ఞంలా పనిచేయాలి..

### పార్టీ చేరికల సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్,నవంబరు 03 ప్రభాతవార్త :** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఈ ఎన్నికల కోసం ఒక యజ్ఞంలా పని చేయాలని మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ పార్టీ కేడర్‌ను కోరారు. మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చందు వరప్రసాద్, సంపత్‌కుమార్, చిన్నరాజు ఆధ్వర్యంలో టౌన్ యువకులు విష్ణువరప్రసాద్, బబ్లూగౌడ్, భీమాయాదవ్, భాను, మదన్, మురళి సహా సుమారు 50 మందికి పైగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్ సమక్షంలో అధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 15 ఏళ్లలో రాష్ట్రంలో, మన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి అధికారాన్ని అనుభవించిన కాంగ్రెస్ ఈ ప్రాంతాన్ని ఏ విధంగా అన్యాయానికి గురి చేసిందో తెలియజేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలంటే మరో సారి కెసిఆర్ సీఎం అవ్వాలని తెలిపారు. బిసిని సీఎం చేస్తామని చెబుతున్న బిజెపి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బిసి నేత, మాజీమంత్రి పి. చంద్రశేఖర్‌కు అన్యాయం చేసిందన్నారు.అందుకే సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆయన బిఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, సిటీ కేబుల్ వ్యవస్థాపకుడు ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## వాడవాడలా గులాబీ హోరు..

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 03 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గంలో కారు టాప్‌గేర్‌తో దూసుకుపోతున్నది. సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రచారంలో భాగంగా అడుగడుగునా తెనాలి నీరాజనం పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం జడ్చర్ల పట్టణం 11వ వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకు తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలయ్యాక చేపట్టబోయే పథకాలను వివరించారు. ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ నీళ్లు అందరికి వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం వస్తాయని, పింఛన్లు దశల వారిగా రూ. 5016కి పెరుగుతాయని, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు రూ. 3 వేల జీవన భృతి అందుతుందని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బహిరంగ సభ స్థలాన్ని, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి నవంబర్ 3 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఈ నెల 6వ తేదిన జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐజ రోడ్‌లో ఉన్న మార్కెట్ యార్డు వెనుకాల ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ స్థలాన్ని వాహనాల పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ రితిరాజ్ పరిశీలించారు. ముఖ్య మంత్రి కాన్వాయ్ రూట్ మ్యాప్ ను, సభాస్థలి ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాటుల ప్రదేశాలను పరిశీలించడమై నది. బందోబస్తు సంబంధించి పోలీసు అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్య టన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీస్ అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యుల పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికా రులకు తెలిపారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఎన్.ర వి, డిఎస్పీ వెంకటే శ్వర్లు, సాయుధ దళ డిఎస్పీ ఇమ్మనియోల్ , గద్వాల్ సిఐ శ్రీనివాస్, పట్టణం ఎస్సైలు కాంత్, షుకూర్‌లు ఉన్నారు.



## పోలీసు వృత్తి కఠినతరమైనది:ఎస్పీ

**వనపర్తి క్రైం,నవంబర్ 3,ప్రభాతవార్త:** పోలీస్ వృత్తి అత్యంత కఠినతరమైనదని చలి,ఎండ,వానలను లెక్క చేయకుండా అన్ని రకాల వాతావరణ పరిస్థితులలో రాత్రనక, పగలనగ విధులు నిర్వహించ వలసి ఉంటుందని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందికి ఉల్లేన్ కోట్స్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, అధికారులు ఆరోగ్యంగా ఉండేందుకు తగుజాగ్రతలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు.పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యం తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పోలీస్ శాఖ గుర్తులతో కూడిన చలి.రెయిన్ కోటు,ఇతర వస్తువులను జాగ్రత్త ఉంచుకొని పోలీస్ సిబ్బంది మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అప్పలనాయుడు,స్టోర్ ఇంఛార్జి సుదర్శన్ పాల్గొన్నారు.



## రేపు మంత్రి కేటీఆర్ రాక...

**వెల్దండ, నవంబర్ 03 ప్రభాతవార్త:** ప్రతి కార్యకర్త నేనే కేసీఆర్ అనుకొని బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని బీఆర్ఎస్‌పార్టీ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్, రాష్ట్ర పుడ్ కమిషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి సమీపంలో వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆమనగల్లు పట్టణంలో ఆదివారం నిర్వహించే బహిరంగ సభ ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ పాల్గొంటున్నారని, సభకు నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించి విజయవంతం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటింకి అందించామని, ప్రజలందరు బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. కార్యకర్తలు, నాయకులు సైనికుల వలె పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఆమనగల్లులో నిర్వహించే సభను విజయవంతం చేసి మన సత్తాను ప్రతి పక్షాలకు చాటాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, జైపాల్‌నాయక్, ఎద్మ వెంకట్‌రెడ్డి, గోపాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, సర్పంచ్ దార్లకుమార్, గోరటి శ్రీనివాస్, అంజ్యానాయక్, అంజయ్య, నాగులునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, భీమయ్యగౌడ్, బాల్ లక్ష్మయ్య, వెంకటయ్య, శేఖర్, నర్సింహ్మా, రవిగౌడ్, నర్సింహ్మా, జంగిలి యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.



## ఫర్టిలైజర్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

**బిజినేపల్లి,నవంబరు03 ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయశాఖ ఎడిఎ రమేష్‌బాబు, మండల వ్యవసాయశాఖ అధికారి నీతిరెడ్డిలు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణాల్లోని ఇన్‌పట్ డీలర్లు విధిగా స్టాక్ రికార్డులు, ఎరువులు క్రిమిసంహారకాలు, విత్తనాల విక్రయాల నమోదును ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేస్తున్నారో లేదో పరిశీలించారు. స్టాక్ రికార్డుల్లో నమోదు చేసిన వివరాల మేరకు అధికంగా ఎరువులు కొనుగోలు చేసిన రైతులను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డుల ప్రకారం ఎరువుల నిల్వ లేకుంటే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్‌లు రద్దు చేస్తామని వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. ప్రతి కొనుగోలుదారుకు సంబంధించి ఈపాస్ మిషన్లు ఖచ్చితంగా వినియోగించాలని రైతులకు సంబంధించిన ఆధార్‌కార్డు, వేలిముద్రలను తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసే ఎరువులు క్రిమిసంహారక మందులకు సంబంధించి ఖచ్చితంగా పిఓఎస్ మిషన్ ద్వారానే క్రయ విక్రయాలు జరగాలని సూచించారు. నిషేధిత క్రిమి సంహారకాలను, విత్తన రకాలను విక్రయిస్తే క్రిమినల్ కేసులు చేయిస్తామని హెచ్చరించారు.



## అలంపూర్ నుంచి ప్రేమలత తొలి నామినేషన్ దాఖలు

**ఇటిక్యాల నవంబర్ 3 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుంచి నిజం మండలం సంకాపురం గ్రామానికి చెందిన ప్రేమలత కురువ పల్లయ్య బిఆర్‌ఎస్ పార్టీ పై తన నామినేషన్ ను అలంపూర్ తాహసిల్దార్ మండలం కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళకు వారి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గడువులోగా బిఆర్‌ఎస్ పార్టీ నుండి బీఫామ్ అందజేస్తామని వారు తెలిపినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.ఎస్సీ కేటగిరిలో నామినేషన్ ఫీజు కింద 5వేల రూపాయలను అధికారుల దగ్గర జమచేయడం జరిగిందని వారికి రసీదు కూడా ఇచ్చిన ట్లు రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం అలంపూర్ నియోజకవర్గ కేంద్రం తాహసిల్దార్ మంజుల, ఆయా మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో విద్యా ప్రమాణాలను బయటికి తీయడానికి ఈ సీజ్ పరీక్ష : డీఈవో నరహరి

**వీపనగండ్ల,నవంబర్ 4,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని శుక్రవారం వివిధ గ్రామాలలో ఎంపిక చేయబడిన ప్రభుత్వ, ప్రైవేట్ 18 పాఠశాలలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే (సీస్) పరీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి నరహరి మండల నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థులలో విద్యా ప్రమాణాలను వెలికితీయడానికి జాతీయంగా ఈపరీక్ష ఇన్వెస్టిగేటర్స్‌చే నిర్వహిస్తారని తెలియజేశారు.ఈ పరీక్ష తెలుగు,ఆంగ్లము,గణితము పాఠ్యాంశాలలో విద్యార్థుల ప్రమాణాలను తెలుసుకోవడానికి ఈ పరిక్ష నిర్వహించడం జరిగింది.ఈ పరీక్ష మండల కేంద్రంలోని మూడవ తరగతి (149) మంది,విద్యార్థులు ఆరవ తరగతిలో (117)మంది, విద్యార్థులు 9వ తరగతిలో (117)మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు.విద్య అధికారి నరహరి కల్వరాల బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సీజ్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి వెంకటేష్,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తా...

**కల్వకుర్తి, నవంబర్ 03 ప్రభాతవార్త:**టీడీపీ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని టీడీపీ కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ యాదిలాల్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు నియోజకవర్గంలో పనిచేస్తామన్నారు. పరిస్థితుల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పార్టీ పోటీ చేయడం లేదని చంద్రబాబునాయుడు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే టీడీపీ పార్టీ బలమైన ఓటు బ్యాంక్ కలిగి ఉందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తిమ్మయ్య, కృష్ణయ్య, వజ్రలింగం, కృష్ణయ్య, సతీష్, నరేష్, పాండుగౌడ్, సాయిబాబు, ఎండీ.ఖాజా, పరిపూ ర్ణాచారి తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి:డీఈఓ

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 03 ప్రభాతవార్త :** విద్యార్థులు తమ లోపల దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని డీఈఓ రవిందర్ పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలోని శ్లోక పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న నిగూఢమైనటువంటి శక్తికి ఉపాధ్యాయులు సహకారం అందించి వారిని యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా తమకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాన్ని వెతికే క్రమంలో తమ యొక్క మేధస్సుకు మరింతగా పదును పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గత సంవత్సరం మన జిల్లా సైన్స్ రంగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో తిరుగులేని ఆధిపత్యాన్ని చలాయించి ప్రతి రంగంలో జాతీయ స్థాయికి దూసుకెళ్లి ప్రదర్శనలు ఇచ్చి గెలుపొందిందని పేర్కొన్నారు. మనజిల్లా విద్యార్థుల ప్రదర్శనలను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అదేవిధంగా వివిధ విభాగాల కేంద్ర మంత్రులు తిలకించి అభినందించారని, ఈ పరంపర ఇలాగే కొనసాగాలని, మన జిల్లాలో సైన్స్ రంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్న జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాసులును ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రదర్శనలను తిలకించి వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాసులు, సెక్టోరియల్ అధికారి బాలు యాదవ్, మండల విద్యాధికారి మంజుల, పాఠశాల ప్రిన్సిపల్ ప్రతిభ, ఉపాధ్యాయులు శ్రావణి, పరంజ్యోతి పాల్గొన్నారు.



# శ్రీహరిని లక్ష మెజార్టీతో అసెంబ్లీకి పంపుదాం..

### ఆత్మీయ సమ్మేళనంలో గవినోళ్ల బాలకృష్ణారెడ్డి

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 03 ప్రభాతవార్త :** బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వారి అనుచరులతో ఆత్మీయ సమ్మేళనం స్థానిక ద్వారకా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ నేత కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణపేట జిల్లా పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అనంతరం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మక్తల్ నియోజకవర్గానికి, కార్యకర్తలకు గత 30 ఏళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం జరిగింది. మనమందరం వారికి మద్దతుగా నిలిచి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి అధిష్టానానికి బహుమతిగా ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో స్వార్థపూరిత రాజకీయాలతో అహంకారం డబ్బు బలంతో మదమెక్కిన రామ్మోహన్‌రెడ్డిని హటావో మక్తల్ బచావో అని అన్నారు. అనంతరం వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సభమీద కూర్చున్న పెద్దలు నన్నునమ్మి నాకు మద్దతుగా నిలుస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నాకు మద్దతుగా నిలిచిన మీ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఇప్పటివరకు మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని రాబోయే ఎన్నికల తర్వాత మక్తల్ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను అని కార్యకర్తలకు, నాయకులకు హామీ ఇచ్చారు. విద్య, వైద్యం మక్తల్ ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలాయని ప్రజలంరి ఆకాంక్ష మేరకు రాబోయే ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజల వద్దకే పాలన అనే విధంగా కార్యక్రమాలను చేపడతామని అదేవిధంగా నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ రామారావు, గోపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ ముష్టి రవికుమార్, గడ్డంపల్లి హనుమంతు, నీలప్ప, కోళ్ల వెంకటేష్, లక్ష్మణ్, సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

# రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం..

### మండలంలో వంశీ గెలుపు కోసం జోరుగా గ్యారంటీ కార్డుల పంపిణీ

**ఉప్పునుంతల, నవంబరు 03 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం పేరుతో, ప్రాజెక్టుల పేరుతో పూర్తిగా దోచుకుంటున్నారని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. చిక్కుడు వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రమైన ఉప్పునుంతల, పెనిమిళ్ళ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి, పెనిమిళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్, మండల బిసి సెల్ అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో జోరుగా 6 గ్యారంటీల కార్డుల పంపిణీ కార్యక్రమం గడప గడపకు వెళ్లి ప్రజలకు అందజేస్తూ అవగాహన కల్పించారు. గ్యారంటీల పథకం ప్రజల్లోకి మరింత వెళ్లేలా గడప గడపకు చేరేలా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే తాము చెప్పిన 6 గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ప్రజలు మెచ్చే పాలనను కాంగ్రెస్ పార్టీ చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డితోపాటు మారం విజయేందర్‌రెడ్డి, మండల బిసిసెల్ అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, పెనిమిళ్ల ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్, మేకల రామచంద్రయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, రాగి పరమేశ్వర్‌రెడ్డి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో గ్యారంటీ కార్డులపై అవగాహన కల్పిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి



ఎనిమిళ్లలో గ్యారంటీ కార్డులపై ప్రజలకు వివరిస్తున్న పార్టీ శ్రేణులు

# ఖిల్లాలో బిఆర్ఎస్ ప్రచార జోరు..

### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుమార్తె ప్రత్యూష రెడ్డి

**ఖిల్లాఘనపురం,నవంబర్ 3,ప్రభాతవార్త :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం వనపర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుమార్తె ప్రత్యూష రెడ్డి స్థానిక సర్పంచ్ అనమోని కృష్ణవేణి బిఆర్ఎస్ మండల నాయకులతో కలసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా సింగిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీ తో గెలిపించాలని స్థానిక ఓటర్స్‌ని ప్రచారంలో భాగంగా కోరారు.నియోజకవర్గం లో ఇదివరకు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రత్యూష రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు కారు గుర్తకు మన ఓటు వెయ్యాలిని రాష్ట్రం లో మన కేసీఆర్ సర్కారే వస్తుంది మన మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలను మనం సద్వినియోగం చేసుకోవొచ్చు అన్ని పథకాలు కూడా సామాన్యునికి అందేలా ఉన్నాయి అని ప్రత్యూష రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయల్ ఫామ్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య జెడ్పిటిసి సామ్యా నాయక్ అప్ప రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అనమోని కృష్ణవేణి సురేందర్ చిన్న ఆంజనేయులు గౌడ్ రాజు రజక సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ శరత్ శేషయ్య కృష్ణయ్య కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థి గువ్వలను మరోసారి ఆశీర్వదించండి

### బిఆర్ఎస్ చేపట్టిన పనులపై ప్రజలకు అవగాహన

**ఉప్పునుంతల,నవంబరు 03 ప్రభాతవార్త :** అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల, పెనిమిళ్ల, రాయిచేడు గ్రామాలలో ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం, అచ్చంపేట నియోజకవర్గంలో చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, దళితబంధు, బిసి బంధు, మైనార్టీల బంధు, మైనార్టీ సంక్షేమ బంధు, పింఛన్ల పెంపు తదితర పథకాలతోపాటు గ్రామాలలో చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గువ్వల బాలరాజును మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, పెనిమిళ్ల సర్పంచ్ కట్ట వెంకటయ్య, ఎంపిటిసి సంబు భాస్కర్, బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు లింగంపల్లి సుల్తాన్, సిహెచ్ సుధాకర్, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, పెనిమిళ్లకు చెందిన సత్యనారాయణ, తిరుపతయ్య, శ్రీను, నాగరాజు, వినోద్, ప్రశాంత్, ఎల్లయ్య, వెంకటయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

# భూత్పూర్ మున్సిపాలిటీ 9,10వ వార్డులలో చైర్మన్ ప్రచారం..!!

**భూత్పూర్,నవంబర్ 3,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నాయకుల్లో హడాహుడి-హల్‌చల్ తీవ్రతరమైంది.అధికార పార్టీ అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి,సోదరులు ఈసారి ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే,ఆయన సతీమణి,సోదరుడు నియోజకవర్గంలోని ప్రతి పల్లె,తండాలను చుడుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు.భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ఎమ్మెల్యే,ఆయన సతీమణి నిర్వహించే ప్రచారాల్లో పాల్గొంటూ స్థానిక మున్సిపల్ చైర్మన్,ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డిలతో పాటు ఇతర ముఖ్యనాయకులు పాల్గొంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి తన పరిధిలోని గ్రామాలు,పల్లెలు,తండాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. మద్దిగట్ల,వెల్కిచర్ల,భట్టుపల్లి,కొత్త,పాత మొల్గరలు,కరివెన, కొత్తూర్,తాటిపర్తిలలో ప్రచారం నిర్వహించారు. ఎంపిపితో పాటు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి గ్రామం,మున్సిపల్ వార్డులు చుడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు,ఇదే క్రమంలో శుక్రవారం చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ తన సహచరులతో కలిసి మున్సిపాలిటీలోని 9,10వ వార్డులలో ప్రచారం నిర్వహించారు.చైర్మన్ రోడ్డు పక్కనే ఉండే చిరువ్యాపారులను కలుస్తూ బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటెయాలని ప్రచారం చేశారు.ఓ టిఫెన్ సెంటర్‌కు వెళ్లి తానే స్వయంగా పెనం మీద దోసను వేసి అందరిని అబ్బుర పరిచారు.ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ వెంట పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం శ్రీనివాసులు,గడ్డం యాదయ్య,గడ్డం ప్రేమ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,వి మునుస్వామి,గడ్డం భీమస్వామి,దొబ్బలి శ్రీశైలం,బజార్ పరుశురాం,డీలర్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



పదో వార్డులో రోడ్డుపై దోస తయారు చేస్తున్న చైర్మన్

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నారెడ్డి వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలి..

### మంత్రి గెలుపును ఆపడం ఎవరి తరం కాదు : జడ్పీటిసి రఘుపతిరెడ్డి

**అడ్డాకుల,నవంబరు 03 ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నారెడ్డి చేసిన వ్యక్తిగత ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డాకుల మండల జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి, పెద్దమందడి మండలం జడ్పీటిసి రఘుపతిరెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిపై చేసిన భూ కబ్జా వ్యక్తిగత ఆరోపణలను మానుకోవాలని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లుగా పరిపాలించిన తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసిందని నియోజకవర్గంలో చిన్నారెడ్డి నాలుగు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా చేసినప్పుడు తనసొంత గ్రామమైన తిరుమలపల్లి సాగునీరు, తాగునీరు అందించని అసమర్థుడు చిన్నారెడ్డి అలాంటి వ్యక్తి మంత్రి నిరంజన్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదని ఇప్పటికైనా మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత 2014లో నిరంజన్‌రెడ్డి ఓటమిపాలైన ప్రజాక్షేత్రంలో ఉంటూ మంత్రి నిరంజన్‌రెడ్డి అనుక్షణం తీరిక లేకుండా నియోజకవర్గ ప్రజలకోసమే నిరంతరం పనిచేస్తూ అభివృద్ధి పథంలో నడిపించారు. అందుబాటులో ఉన్న నాయకుని ప్రజలు విస్మరించారని అందుకు నిదర్శనం 2018 ఎన్నికల్లో వనపర్తి చరిత్రలో అత్యధిక భారీ మెజార్టీని ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ఎంత మెజార్టీ ఇచ్చారు అంతే వేగంగా వనపర్తిని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించాడని అలాంటి వ్యక్తి మంత్రిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సింగిల్ అధ్యక్షుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు రాజప్రకాష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శివశంకర్, మాజీ ఎంపిపి దయాకర్, మాజీ జడ్పీటిసి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, మాజీ వైస్ ఎంపిపి సాక వెంకటయ్య, ఎంపిటిసి గణేష్ కుమార్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటిసి రఘుపతిరెడ్డి

## పోలీస్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు సమకూర్చాలి

**ఇటిక్యాల నవంబర్ 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు అధికారులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సమకూర్చుకోవాలని ఎంపీడీవో రాఘవ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వేముల పుటాన్ దొడ్డి పోలింగ్‌స్టేషన్‌లను ఎంపీడీవోరాఘవ పరిశీలించారు.పోలింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని కార్యదర్శికి సూచించారు.అదేవిధంగా నర్సరీని కూడా సందర్శించి త్వరగా బ్యాగ్ ఫిల్లింగ్ కంప్లీట్ చేయమని సూచించడం జరిగింది.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు నరేష్, అరుణ ఉన్నారు.



## బొడ్రాయి ఉత్సవాలకు విరాళం ఇచ్చిన రజిని సాయిసంద్



**అమరచింత,నవంబర్ 3,ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రంలోని ఈనె 14 నుండి 16 వరకు నిర్వహించే బొడ్రాయి ఉత్సవాలకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్పర్సన్ రజిని సాయిచంద్ శుక్రవారం బొడ్రాయి ఉత్సవాల నిర్వాహకులకు అందజేశారు.బొడ్రాయి ఉత్సవాలు పట్టణంలోని అందరూ కలిసిమెలిసిగా ఆనందంగా జరుపుకోవాలని ఆమె నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సాహ కమిటీ నిర్వాహకులు తాటికొండ రమేష్,ఏకే వెంకటేశ్వర్ రెడ్డి,కడియాల నరసింహులు,రామ్మూర్తి,కొట్టం విష్ణు వర్దన్ రెడ్డి,జాలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నుండి డీకే అరుణమ్మ బలపరిచిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి

**గద్వాల్ ప్రతినిధి నవంబర్ 3 ప్రభాతవార్త:** గత 15 రోజుల ఉత్కంఠకు తెర పడింది. గద్వాల నియోజకవర్గ అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని నిలబెట్టాలని బీసీ వాదాన్ని బలప రచాలని ముందు నుంచి ఆలోచన చేసి 15 రోజులు చాలా మందితో చర్చలు జరిపిన తరువాత అందరి ఆమోద యోగ్యముతో బోయ కులానికి చెందిన వ్యక్తి సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నవ్యక్తి గట్టు మండలం బలిగేర గ్రామంకు చెందిన వ్యక్తి బలిగేరశివారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది.డీకే అరుణమ్మ తీసుకున్న నిర్ణయంకు అందరం కట్టుబడి ఉంటామని ఏకగ్రీవంగా మా మద్దతు తెలుపుతున్నామని బీజెపి రాష్ట్రనాయకులు అందరూ మద్దతు తెలిపి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సర్పంచ్ ఆర్థిక సహాయం



**వెల్దండ,నవంబర్03 ప్రభాతవార్త:**మండల కేంద్రానికి చెందిన మంగళగిరిలక్ష్మి ఇటీవల మృతిచెందారు.మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్‌పార్టీ నాయకులు,వెల్దండ గ్రామసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థికసహాయం అందించారు. కుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిష్టాలు, ఎర్ర శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ



**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 03 ప్రభాతవార్త :** జిల్లాలో నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఆర్ఓ కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రతి ఆర్ఓ కార్యాలయంలో స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని నామినేషన్లు వేసేవారు పోలీసుల సూచనలు అన్ని ఖచ్చితంగా పాటించాలని పోలీసులకు సహకరించాలని అన్నారు.

# అభివృద్ధి పేరిట అంతా దోపిడీ

- తులసి చెట్టుకు నీళ్లు పోస్తే తుమ్మ చెటై గుచ్చుతుంది
- రెండు ముసలేద్దుల సరసన చేరిన నిరంజన్‌రెడ్డి
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చూపిస్తా
- కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో నియోజకవర్గ కాంగ్రెస్ నేత మేఘారెడ్డి



మాట్లాడుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ నేత మేఘారెడ్డి, ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రజలు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్3, ప్రభాతవార్త:** కొల్లాపూర్‌లో డిపాజిట్ కోల్పోయిన ప్రస్తుత ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డి.. వనపర్తి నియోజకవర్గంలో తాను కాలువలు నిర్మాణం చేపడితే 2018 ఎన్నికల్లో ప్రజలె ఆయనకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని..అభివృద్ధికి పాల్పడాల్సి న మంత్రి భూకబ్జాలకు పాల్పడుతూ..అంతా దోపిడీ చేస్తున్నారని వనపర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నేత మేఘారెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ 2009 లో కొల్లాపూర్ నియోజకవర్గంలో డిపాజిట్ కోల్పోయిన ప్రస్తుత ఎమ్మెల్యే నిరంజన్‌రెడ్డి 2014 ఎన్నికల్లోను ఓటమిపాలయ్యాడని..తను కాలువలు నిర్మాణం చేపడితే 2018 ఎన్నికల్లో ప్రజలు ఆయనకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు .నియోజకవర్గ అభివృద్ధికి పాల్పడాల్సి న మంత్రి భూకబ్జాలకు పాల్పడ్డారని.. అల్లంపూర్, పెబ్బేరు సంత వనపర్తి రాజా గారి దేవాదాయ భూములు, పెద్దమందడి మోజర్ల, పాన్‌గల్ మండలంలో తన ఫామ్ హౌస్‌లు ఏర్పాటు చేసుకొని ప్రజాధనాన్ని నిలువునా దోచుకుంటున్నాడని విమర్శించారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి రెండు ముసలేద్దుల్లా ఉన్నారని. వారిని ఓడిస్తే తప్ప వనపర్తి నియోజక వర్గం అభివృద్ధి చెందదని చెప్పిన నిరంజన్ రెడ్డి నేడు అభివృద్ధి పథం పేరుతో అంతా అవినీతి పాలన కొనసాగిస్తు న్నాడని మండిపడ్డారు. ఆస్పత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిరుపేద ప్రజలకు నేటికి నష్టపరిహారం చెల్లించలేదని ఆయన గుర్తు చేశారు. గతంలో ఉన్న రెండు ముసలేద్దుల సరసన ఈయన కూడా చేరిపో యాడని..మీరుఈ సారి అవకాశం ఇస్తే.. ఇకముందు ఈ మూడు ముసలేద్దులను ఇంటికి పంపిస్తానని ఏద్దేఆ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సర్వేలలో తన పేరు ముందుందని..చిన్నారెడ్డి తనకున్న పలుకుబడితో చివరి నిమిషంలో తన పేరు రాయించుకున్నాడని ఆరోపించారు. అధిష్టానం ప్రస్తుతం పునరాలోచర చేస్తుందని...ప్రతి ఒక్కరూ తనను ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి మండలం లోని పలు గ్రామాల నుంచి వివిధ పార్టీ లకు చెందిన 225 కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వెంకట్రావు, ఖిల్లా గణపురం మండలం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, మానాజి పేట్ సర్పంచ్ సతీష్, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్య శీలా రెడ్డి, పాపిరెడ్డి నాయకులు కార్యకర్తలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



నిరంజన్‌రెడ్డి సమక్షంలో చేరికలు

**వనపర్తి ప్రతినిధి, నవంబర్3, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంతో పాటు వనపర్తి నియోజకవర్గం పరిధిలో జరిగిన అభివృద్ధిని చూసి మేమంతా భాగస్వామ్యం కావాలని మీ వెంట మాఅడుగులు ఎల్లప్పుడూ ఉంటాయని మిమ్మల్ని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని మహిళలు రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డికి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో టైలర్స్ అసోసియేషన్ మహిళలు మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళ లు మాట్లాడుతూ ఈ శాసనసభ ఎన్నికల్లో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీ గెలుపు కోసం మావంతు కృషి చేస్తామన్నారు. వన పర్తి పట్టణంలో ఉన్న మహిళలల ఓట్లు నిరంజన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేపిస్తామని రేపు జరగబోయే అభివృద్ధిలో పాలుపంచుకుంటామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లాఅధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మన్‌లక్ష్మారెడ్డి, వనపర్తి జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ డైరెక్టర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జనుంపల్లీ బీచుపల్లి యాదవ్, సీనియర్‌నాయకుడు కోళ్ల వెంకటేష్, రవి చారి పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ పరిశీలకులు అభిషేక్ దేవల్‌కు ఘన స్వాగతం

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు3 ప్రభాతవార్త:** ఎన్నికల జిల్లా పరిశీలకులుగా 2013 బ్యాచ్‌కు చెందిన అభిషేక్ దేవల్ ఐఆర్ఎస్ నియమితులు కాగా వారికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అభినందనలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేసి అందరికి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో ఎన్నికల సమాచారాన్ని అందజేశారు. జిల్లాలో 554 పోలింగ్ స్టేషన్‌లో ఉన్నాయని వాటిలో నారాయణపేట 270, మక్తల్ 284 ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో నగదు రవాణాపై 116 కేసులు నమోదైనట్లు తెలిపారు. 10 లక్షలు దాటిన 2 కేసులు ఇన్‌కం టాక్స్ వాళ్లకి అప్పగించామని తెలిపారు. సువిధ ద్వారా నారాయణపేట 89, మక్తల్ 61 మంది అనుమతులు తీసుకున్నారని తెలిపారు. స్వీప్ ఆక్టివిటీస్ నిర్వహించినట్లు వివరించారు. లిక్కర్ 98 కేసులు, నారాయణపేట 43299, మక్తల్ 19325 లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 24 గంటలు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు 1950 ఫోన్‌కాల్ ద్వారా 249 కాల్స్ వచ్చాయని, సి విజిల్ ద్వారా 45 ఫిర్యాదులు, 28 కంప్లైంట్స్, ఎన్‌జిఆర్ఎస్ వచ్చాయని, ఎంసిసి వైఓలేషన్ కేసులు ఎఫ్ఐఆర్ నమోదు అయిందని తెలిపారు. నారాయణపేట నియోజకవర్గం పరిధిలో ఎఫ్ఎస్‌టి 5, ఎస్ఎస్టీ 5, విఎస్టీ 4, వివిటి2, ఏఈఓ1, ఎక్స్పెండిచర్స్ టీం 2, మక్తల్‌లో ఎఫ్ఎస్‌టి 6, ఎస్ఎస్‌టి 6, విఎస్‌టి 1వివిటి 1, ఎఈఓ1, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీమ్స్1 ఉన్నట్లు తెలిపారు. ఇంటర్ స్టేట్ బోర్డర్ల దగ్గర ఏడు చెక్ పోస్టులు ఉన్నాయని పిపిటి ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రీవెన్స్ కమిటి ద్వారా సీజ్ చేసిన అమౌంట్‌ను ఏ విధంగా ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ప్రొసీజర్ ఫాలో కావాలని అందరు అన్నారు. అనంతరం కంట్రోల్ రూమ్, 1950స విజిల్ యాప్, వెహికల్ ట్రాకింగ్, మీడియ సెంటర్‌ను తనిఖీ చేశారు. సోషల్ మీడియా తదితర వాటిపై పలుసూచనలు చేశారు. సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్, డీఎస్పీ పాల్గొన్నారు.

## బీజేపీ టికెట్ విషయంలో చాలా అన్యాయం జరిగింది

- ఒక్క రోజు జెండా పట్టని నాయకునికి టిక్కెట్ ఇవ్వడం ఏంటి ?
- 35 ఏళ్ళు జెండా పెట్టుకుని ఉద్యమం చేశాం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీ.కృష్ణ



మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీ.కృష్ణ

**వనపర్తి ప్రతినిధి, నవంబర్3, ప్రభాతవార్త:** వనపర్తి బీజేపీ టికెట్ విషయంలో అన్యాయం జరిగిందని..టికెట్ విషయంలో బీజేపీ అశిష్టాన పెద్దల పునరాలోచినాలని బీ కృష్ణ అన్నారు. శుక్రవారం కృష్ణ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి టికెట్ విషయంలో చాలా అన్యాయం జరిగిందని...ఒక్క రోజు జెండా పట్టని నాయకునికి టిక్కెట్ ఇవ్వడం పరిస్థితి నెలకొందని వివరించారు. 35 ఏళ్ళు జెండా పెట్టుకొని ఉద్యమం చేశానని..అయినా పెద్దలు గుర్తించకపోతే ఎలా ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రేవల్లి మండల ఇంచార్జ్, రెండో వార్డు కౌన్సిలర్ రమాదేవి, మహిళ మేర్చ అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రవేశ గడువు పెంపు : ప్రిన్సిపల్



**వీపనగండ్ల, నవంబర్ 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్స్ పొందడానికి ఈనెల 10వ తారీకు వరకు పొడిగించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండల కేంద్రంలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంకా ఎవరైనా కళాశాలలో అడ్మిషన్ తీసుకోకపోతే ఇది ఒక మంచి అవకాశంగ తీసుకొని మా కళాశాలలో ప్రథమ సంవత్సరానికి ఆడ్మిషన్స్ తీసుకోవచ్చని తెలియజేశారు.

## ప్రజాధారణ కోల్పోతున్న బీఆర్ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్

**వెల్దండ, నవంబర్03 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో, నియోజకవర్గంలో ప్రజాధారణ కోల్పోతున్నదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డితో కలిసి మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టి పాలన చేసిన బీఆర్ఎస్ నాయకుల మాటలను ఓటర్లు నమ్మే పరిస్థితిలో లేరని, గ్రామాల్లో ఓట్లు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులను ప్రజలు అడుగడుగున నిలదీస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ అవకాశాలను చూసి జీర్ణించుకోలేక పరిస్థితిలో బీఆర్ఎస్ నాయకులు అవాకులు, చెవాకులు పేలుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసత్య ప్రచారాలతో కొందరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై దిగజారి మాట్లాడటం ఏ మాత్రం తగదని హెచ్చరించారు. దేశ ప్రజలందరిని ఒక తాటిపైకి నడిపించి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చి, తెలంగాణ రాష్ట్ర కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేసిందని, అలాంటి పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, పార్టీ నాయకులు కాటిక రామస్వామి, బాణావత్ శంకర్‌నాయక్, పోలే రాజు, సరేందర్, గోపాల్‌నాయక్, మీసాల అంజయ్య, వెంకటయ్య, రవి, చందునాయక్, రామస్వామి తదితరులు ఉన్నారు.

## ఇంటింటి ప్రచారంలో మర్రి జమున

**బిజినేపల్లి, నవంబరు3 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి మర్రి జమున లింగసానిపల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మర్రి జమున మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడిగారు. గ్రామ కాంగ్రెస్ నాయకుడు మన్నెపురెడ్డిని బిఆర్ఎస్ పార్టీ కండువా కప్ప పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి, సర్పంచ్ సుగుణమ్మ, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, మొగులాలు, పిట్టల సుధాకర్, మహిళా విభాగం సభ్యులు వనజారెడ్డి, గిరిజారెడ్డి, మణెమ్మ, పురుషోత్తంగౌడ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజా చైతన్యయాత్ర

### ప్రజల అకాంక్షలను నేరవేర్చేది కాంగ్రెస్ పార్టీ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్3 ప్రభాతవార్త:** ప్రజల అకాంక్షలను నేరవేర్చేది, ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో శుక్రవారం రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్యయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుంది. ప్రజా చైతన్యయాత్రలో భాగంగా గ్రామాలతో పాటు తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా అడుగులు వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చకనే ఇతర పార్టీల నుంచి వలసలు జోరుగా పెరిగాయని తెలిపారు. లొట్లొనితాండ గ్రామ ఉప సర్పంచ్ గోపినాయక్, లచ్చు, బద్దునాయక్‌లతో పాటు తండా వాసులు, తువబండతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు:** వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి పరిధిలో దేశిటిక్యాల 3వ వార్డు కౌన్సిలర్ అమృతమ్మ అచ్యుతారెడ్డి ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో ప్రజలు విసుగు చెందారని, నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పుంజు కుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు భరోసాగా, అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు కష్టాలు

### ముదిరాజ్‌లు ఐక్యంగా బిఆర్ఎస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలి : మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు03 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం పాటుపడుతున్న కెసిఆర్‌కు ముదిరాజ్‌లు అండగా ఉండి సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని నారాయణపేట నియోజకవర్గ అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ముదిరాజ్‌లను మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ కోరారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో కలసి మాటాడారు. రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తేచాలు అని మాట్లాడిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తామని నమ్మించి కాంగ్రెస్ పార్టీ టికెట్లతో వ్యాపారం చేసిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. పార్టీ టికెట్లు అమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి చేతిలో అధికారాన్ని పెడితే బజార్లో కూరగాయల లాగా రాష్ట్రాన్ని కూడా అమ్మేస్తారని ఎర్రశేఖర్ అన్నారు. సర్వేల పేరుతో మభ్యపెట్టి సర్వేలో లేని వారికి టికెట్ల అమ్మకాలు జోరుగా జరిగాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ముదిరాజ్‌లకు అన్ని విధాలా అభివృద్ధికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడని అన్నారు. నాకు టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను గతపాలకులు ఓటు బ్యాంకుగా వాడుకున్నారని కాని కెసిఆర్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ముదిరాజ్‌కుల అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత బిసి బంధులో ముదిరాజ్‌లను చేర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో చెరువులకు నీరు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ, దానితో పాటు ముదిరాజ్‌లను కులవృత్తిలో భాగంగా ఉచిత వాహనాలు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకురావాలని అభివృద్ధి కొనసాగాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న రాజేందర్‌రెడ్డితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కారుగుర్తుకు ఓటువేసి ముదిరాజ్‌లు ఐక్యంగా బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.



హాజరైన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## చెక్‌డ్యాం సమస్యలను తెలిపినా పట్టించుకోలే..

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు



మాట్లాడుతున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు

**చిన్నచింతకుంట, నవంబరు03 ప్రభాతవార్త :** ఊకచెట్టు వాగులో నిర్మించిన చెక్‌డ్యాం వల్ల ఏర్పడిన సమస్యలను సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చెక్‌డ్యాంతో మండల కేంద్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే చెక్‌డ్యామ్‌ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ చెక్‌డ్యాం నిర్మాణంతో దుష్పరిణామాలు ఎన్నో జరుగుతున్నాయి. గతంలో సంబంధిత ఆర్‌అర్‌బి ఎస్‌సికి చెక్‌డ్యాం నుంచి ఏర్పడే దుర్భర పరిస్థితులు విన్నవించిన స్పందన కరువైందన్నారు. చెక్‌డ్యాం తొలగించాలని ఈనెల 2వ తేదీన జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత చెక్‌డ్యాం నుంచి దుర్గంధం, శవాలు నీటిలో తేలే పరిస్థితి దాపురించిందన్నారు. 80 శాతం ప్రజలు ఆ వాగు గడ్డకే శవాలు ఖననం చేస్తారు. ఎంతో ఆహ్లాదంగా ఉండే వాగు మురికితో దుర్గంధం ఏర్పడి సిసి కుంట గ్రామ ప్రజలకు అనేక రకాల రోగాలు వస్తున్నాయని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడని చెక్‌డ్యాంను, కరకట్టను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీలకతీతంగా ఈనెల 5,6 తేదీల్లో 48 గంటలు మండల కేంద్రంలో బంద్‌కు పిలుపునిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రెసిడెంట్ దశరథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటన్న, ప్రధాన కార్యదర్శి నరేందర్, మాజీ విండో వైస్ చైర్మన్ ఆకుల నాయకులు మనోహర్, బాలచందర్, కేశవులు, జేరుమంది అంజి, సురేందర్, ఆవుల రాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పార్టీతోనే గ్రామాల అభివృద్ధి



కేతేపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పానగల్, నవంబరు3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో మరోసారి గెలిపించి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మీనిగ శ్రీనివాస్ నాయుడు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరపున ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం వంతెన నిర్మాణం డ్రైనేజీ సిసి రోడ్లు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బీసీ పట్ల పంపిణీ చేయడం జరిగింది అన్నారు 20 సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకుని కేతేపల్లి గ్రామాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం జరిగింది తెలిపారు రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి మిద్దంటి రమేష్ పరమేష్ ఎర్ర కురుమయ్య గంగన్న నాగన్న మౌలాలి వినోద్ గౌడ్ పవన్ వెంకటేష్ రాంగోపాల్ రామకృష్ణ కృష్ణమూర్తి అంబటి ప్రవీణ్ పరమేష్ రెడ్డి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



**లింగాల, నవంబరు 03 ప్రభాతవార్త:** లింగాల మండలంలో ఎటు చూసినా గువ్వల బాలరాజు చేసిన అభివృద్ధి కనబడుతుందని సర్పంచ్ కోనేటి తిరుపతయ్య అన్నారు. శుక్రవారం లింగాల ముస్లిం కాలనీలో ప్రతి ఇంట్లో మనిషిలాగా స్వాగతించి వెళ్లిన ప్రతిచోటా ప్రేమాభిమానాలు కనబడుతున్నాయన్నారు. ప్రతి గడపకుతిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ జిబిఆర్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటువేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజును గెలిపించాలనికోరారు. కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 03ఎంబిఎన్ఆర్ 19: ముస్లిం కాలనీలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

### ఆర్ఓ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు3 ప్రభాతవార్త:** జిల్లాలో నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఆర్ఓ కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రతి ఆర్ఓ కార్యాలయంలో స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని నామినేషన్లు వేసేవారు పోలీసుల సూచనలు అన్ని ఖచ్చితంగా పాటించాలని పోలీసులకు సహకరించాలని అన్నారు.

## పేదల జీవితాలకు ఆరు గ్యారంటీలు



కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం నిర్వహిస్తున్న కూచుకుల్ల సరిత

**బిజినేపల్లి, నవంబరు 03 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలే పేదల జీవితాల్లో వెలుగులు తెస్తాయని కూచుకుళ్ల సరిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ సతీమణి డా. సరిత వసంతాపూర్ గ్రామంలో గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూతపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**మాగనూరు, నవంబరు 03 ప్రభాతవార్త:** మాగనూరు మండలం ఓబ్లాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పథకాల మీద నమ్మకంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగం కావాలనే ఉద్దేశంతో పార్టీలో వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారు. ఈ సందర్భంగా వారందరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మక్తల్‌లో అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. పార్టీలో యువకులు పెద్ద ఎత్తున చేరారు.

## ఎన్నికల ప్రచారంలో ఆల మంజుల



**అడ్డాకుల, నవంబరు 03 ప్రభాతవార్త:** మండల బిఆర్ఎస్ అభ్యర్థి అయిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆల మంజుల ప్రజలను కోరారు. అడ్డాకుల మండల కేంద్రంలోని ఇంటింటి ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులతో కలిసి ఆల సతీమణి ఆల మంజుల ప్రజలతో మమేకమై గడప గడప తిరుగుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను నూతనంగా ప్రవేశపెట్టిన కెసిఆర్ మేనిఫెస్టో సబ్బండ వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు, కెసిఆర్ భీమా ప్రజలకు భరోసా పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కారుగుర్తు అభ్యర్థి అయిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నాగార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజాగోరి, ఎంపిటిసి రంగన్నగౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, టౌన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ పదవులకు రాజీనామా



పార్టీ పదవులకు రాజీనామా చేసిన మందడి సరోజిరెడ్డి

**చిన్నచింతకుంట, నవంబరు 03 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర నియోజకవర్గ ఇంఛార్జి పదవులకు రాజీనామా చేసినట్లు మందడి సరోజిరెడ్డి శుక్రవారం తెలిపారు. వైఎస్ఆర్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో పోటీనుంచి తప్పు కొని కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ పదవు లకు రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. వైఎస్ఆర్‌టిపి పార్టీ పదవులకు రాజీనామా చేసిన మందడి సరోజిరెడ్డికి మద్దతుగా చిన్నచింతకుంట, కొత్తకోట మండలాల వైఎస్ఆర్‌టిపి అధ్యక్ష పదవులకు వడ్డె మహెందర్, చింతకాయల శివ రాజీనామా చేశారు.

## గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు



**కల్వకుర్తి, నవంబర్03, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలను శుక్రవారం విస్తృత స్థాయిలో కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవిరెడ్డి సర్పంచ్ రమేష్‌యాదవ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాధవిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోవు 30 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పేద వాడికి 6 గ్యారెంటీలు అందుతాయని, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**కల్వకుర్తి, నవంబర్ 03, ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగాఅశోక్(వెలుగు), అధ్యక్షులుగా శ్రీనివాస్ (సూర్య), ప్రధాన కార్యదర్శిగా బాలయ్య(ఆంధ్రప్రభ), కోశాధికారిగా నరేష్‌గౌడ్ (ప్రజా జ్యోతి), కార్యదర్శిగా ఫయాజ్ (అక్షర విజేత), ప్రచార కార్యదర్శిగా విష్ణు (ప్రభంజనం పథం), కమిటీ సభ్యులుగా వెంకటేష్ (మనసాక్షి), చంద్రశేఖర్(ఆంధ్రప్రభ రూరల్), మహేష్ (ప్రజాపక్షంరూరల్)లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాలయ్యలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో పనిచేస్తామన్నారు.

# కర్ణాటకలో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కు లేదు

▶▶ ఆ రోజు ఎట్లా ఉండే... ఈ రోజు ఎట్లా ఉంది ▶▶ కాంగ్రెస్ పార్టీని నమ్మకండి : బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 03, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కు లేదు కానీ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఎవ్వరు నమ్మరని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఇల్లు ఉండి జీవనోపాధి లేక వలసలు వెళ్లావారమని, నేడు అలాంటి పరిస్థితిని జయించి మన జిల్లాలకు వలసలు వస్తున్నారనిఆయన పేర్కొన్నారు. శుక్రవారం తెల్కపల్లి మండలంలోని కార్వంగ, చిన్న ముద్దనూర్, జమిస్తాపూర్, నడిగడ్డ, గౌరారం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్ర కల సాకరమైన తర్వాత కేసీఆర్ సీఎం అయిన తర్వాత చేపట్టిన అభి వృద్ధి కార్యక్రమాలను చూస్తే వింటే భాగవతం అంతా... చూస్తే రామా యణమంత వుంటదన్నారు. నేడు వ్యవసాయాన్ని పండగ చేశామని, రైతు లకు పెట్టుబడి సాయం రైతు బంధు అందిస్తున్నామన్నారు. రైతులు చని పోతే కారణం లేకుండా గుంట భూమి ఉన్న అక్షరాల రూ.5లక్షల రైతు భీమా అందజేస్తున్నాం. రైతులు వ్యవసాయం చేసుకోవడానికి 24 గంటల నాణ్యమైన కరెంట్, సాగునీళ్లు, సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను వరి కల్లాలో దగ్గరికే వెళ్లి కొనగోలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామన్నారు. ఒక ఆడబిడ్డ పెళ్లి చేస్తే కళ్యాణలక్ష్మి ద్వారా రూ.1లక్షలు అందిస్తున్నామని, వృద్దులకు 2016, వికలాంగులకు రూ.4016లు అందిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కేఎల్ఐ ద్వారా దాదాపు 80 శాతం సాగునీరు అందిస్తున్నామన్నారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మిగిలిన 20 శాతం సాగునీరు అందిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల తీసుకొస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి

# ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిర్వహించాలి

**మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్**




**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు03 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్, రాష్ట్ర శాసనసభ ఎన్నికలను మహబూబ్‌నగర్ జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ తెలిపారు. శుక్రవారం శాసనసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలలో నామినేషన్లను స్వీకరించేందుకు గాను నవంబరు 3 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఈమేరకు ఆయా రిటర్నింగ్ అధికారులు శుక్రవారం వారి కార్యాలయాలలో ఫారం 1లో నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నవంబర్ 3 నుండి 10వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 11 గం.ల నుండి 3 గం.లవరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయంలో దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించిజడ్చర్ల తహసిల్దార్ కార్యాలయంలో, దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించి దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. ఈనెల 10 వరకు నామినేషన్లు సమర్పించేందుకు చివరి తేదీఅని, ఈనెల 13న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, నవంబర్ 15వ తేదీ మధ్యాహనం 3 గం.ల వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చని ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థులకు సంబంధించి నవంబర్ 30న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచి ప్రతి నియోజకవర్గంలో మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రోజు నుండి 24 గంటలు పని చేసేలా స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు, విడియో వీవింగ్ బృందాలు నియోజకవర్గాలలో తిరుగుతాయని ఆయన వెల్లడించారు. ఎన్నికల నియమాలను ఉల్లంఘించి తీసుకువెళ్లే డబ్బు, మద్యం అక్రమ సరఫరా వంటివి అరికట్టేందుకుగాను ఆయా బృందాలు, సీజర్ కమిటీలు నగదును, మద్యాన్ని సీజ్ చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ పోలీస్‌శాఖ తరపున ఎన్నికల సందర్భంగా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒక పోలీస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, ఎన్నికల నియమాలను ఉల్లంఘించి తీసుకువెళ్లే నగదు, మద్య వంటి వాటిని ఎక్కడికక్కడే సీజ్‌చేయడం జరుగుతున్నదని, అంతే కాకుండా జిల్లాలో 5 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలకు ఇబ్బందులు కలిగించే వారిని ముందే గుర్తించి బైండింగ్ ఓవర్ చేస్తున్నామని, అంతేకాక ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వీటితోపాట సంఘ విద్రోహులను గుర్తించి వారి వల్లఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు భద్రత విషయమై సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ జిల్లాకురావడం జరిగిందని, అలాగే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని దీంతోపాటు పోలీస్ కార్యాలయంలో కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికలనుశాంతియుతంగానిర్వహించడమేలక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, ఎంసిఎంసి, సోషల్ మీడియాఅధికారియు. వెంకటేశ్వర్లు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి మొదటి నామినేషన్ దాఖలు

**కల్వకుర్తి, నవంబర్ 03 ప్రభాతవార్త:** కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థానం జనరల్‌కు కేటాయించడమైనది. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్ల పర్వం మొదలు కావడంతో శుక్రవారం కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన బాదేపల్లి రాజు గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ మాట్లాడుతూ కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎన్నికల నామినేషన్లు స్వీకరించ బడుతున్నాయని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చునన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.




నామినేషన్ దాఖలు చేస్తున్న బాదేపల్లి రాజుగౌడ్

# కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు

**ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయి : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**లింగాల, నవంబరు 03 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఏ గ్రామంలో తిరిగినా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయి తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక ఇల్లు పేద ప్రజలకు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మానాజీపేట, వల్లభపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడప తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు అవినీతి, అక్రమా లకు పాల్పడ్డారని అన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై గడప గడప తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. అనంతరం మానాజిపేట గ్రామంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మానాజిపేటలో ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ, కార్యకర్తలు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు

**- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 03 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో 2023-24 సాధారణ ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పూర్తిగా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ నియమ, నిబంధనలు పాటించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు 16 మంది జిల్లా స్థాయి సీనియర్ అధికారులను ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. నోడల్ అధికారులు యంసీసీ, యంసీయంసీ అధికారులకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిర్వహణ నియమ నిబంధనలను సూచించారు. జిల్లా కేంద్రం ఎన్నికల సంఘం ఖర్చులు, జనరల్, పోలీస్ అబ్జర్వర్లను నలుగురు సీనియర్ అధికారులను అందులో ఇద్దరు ఐఎఎస్ ఒకరు ఐఆర్ఎస్, ఒకరు ఐపీఎస్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఖర్చుల అబ్జర్వర్ జిల్లాకు చేరుకొని తనిఖీలతో పాటు నేడు వివిధ స్థాయి అధికారులతో సమావేశాలను నిర్వహించారన్నారు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీనియోజకవర్గాల నామినేషన్ ప్రారంభమైందని, నాగంకర్నూల్ అసెంబ్లీతో పాటు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేసేందుకు 4 నామినేషన్ పత్రాలను వేశారని కలెక్టర్ తెలపారు. 2023 ఎన్నికల్లో కొన్ని కొత్త అంశాలను చేర్చడం జరిగిందని, అందులో భాగంగానే పోస్టల్ బ్యాలెట్ ఓటును 80 సంవత్సరాల వృద్ధులకు, పాత్రికేయులకు ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఈ అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 74681 ఓటర్ ఐడీలను పంపిణీకి తరలించినట్లు తెలిపారు. ప్రధానంగా పాత్రికేయులకు పాసుల జారీ విషయంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నడుచుకుంటామన్నారు. సమావేశంలో ఏపీఆర్ఓ తిరుపతయ్య, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు దినకర్, శ్రీధర్, పాత్రికేయులు తదితరులు ఉన్నారు.

# అందరి సహకారంతో ముందుకు వెళ్తా

**◆ వనపర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అశ్వత్థామరెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్3, ప్రభాతవార్త:** అందరి సహకారంతో ముందుకు వెళ్తానని వనపర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అశ్వత్థామ రెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి జిల్లా కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ పోరాటంలో జరిగిన ఉద్యమంలో ఆంధ్ర పక్షపాత నేషనల్ మజ్దూర్ యూనియన్ తెలంగాణ ఉద్యమం పట్ల పక్షపాత ధోరణి నిరసిస్తూ తెలంగాణ మజ్దూర్ యూనియన్ని వ్యవస్థాపకులు గా కొన్నిక మాసాల వ్యవధిలో జరిగిన ఆర్టీసీ సహకార ఎన్నికల్లో టీఎంయూ ప్యానల్ గెలిపించి 1200 కోట్ల చెక్ పవర్ సాధించిన ఘనత ఆర్టీసీ కార్మికులదన్నారు. అలాంటి ఆర్టీసీ కార్మిక నాయకుడిని గుర్తించి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన బిజెపి రాష్ట్ర, జాతీయ పార్టీకి కృతజ్ఞతలుగా ఉంటానని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ కోసం చాలామంది సీనియర్ నాయకులు పోటీ పడినప్పటికీ జాతీయ పార్టీ నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందని. టికెట్ రానందవల్ల మనస్థాపంతో ఉన్న నాయకులు అందరిని వ్యక్తిగతంగా కలిసి వారిని ఒప్పించి సమిష్టిగా ముందుకు వెళ్లి వనపర్తి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు నాయకులు అందరి సహకారంతో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డా.రాజు వర్ధన్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్రఅధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి సుమిత్ర కోశాధికారి భాస్కెట్టి శ్రీను సర్వేశ్వర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు బచురాము బుచ్చిబాబు గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మండల అధ్యక్షులు ఎద్దుల దేవేందర్ రమేష్ అరవింద్ రెడ్డి భగవంతు యాదవ్ కంచి ఆంజనేయులు అజయ్ గౌడ్ రాజశేఖర్ గౌడ్ సూగురు రాములు రాయన్న సాగర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వనపర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అశ్వత్థామరెడ్డి

# బిఆర్ఎస్ అవినీతిని అంతం చేద్దాం!

**◆ కాంగ్రెస్ మాజీ డిసిసిబి అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి**
**◆ కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ మేకలి హనుమంతు**

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు3 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకలి హనుమంతు 400ల మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ మాజీ డిసిసిబి అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. జిల్లాలోని టిఆర్ఎస్‌పార్టీ స్థానిక ఎమ్మెల్యే నిజమైన వారిని గుర్తించకుండా తన అవసరానికి గులాం గిరి చేసే వారిని గౌరవిస్తున్నారని అన్నారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కుంభం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు టిఆర్ఎస్ పార్టీ అవినీతి పెరిగిపోతుందని అలాంటి పార్టీని అంతం చేయాలని అన్నారు. ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని జిల్లా కేంద్రంలో కనీసం ఒక డబుల్ బెడ్‌రూంకూడా నిర్మించలేని దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఇక్కడ ఉందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంటప్ప, మాజీ బిఆర్ఎస్ సర్పంచ్‌గొల్ల చిన్నకనకప్ప, గొల్ల మోహన్‌నాయక్, డీలర్ చందర్‌తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



వత్తుగుండ్ల మాజీ సర్పంచ్ మేకలి హనుమంతుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కుంభం శివకుమార్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు

## పథకాలు బిజెపివి ప్రచారం బిఆర్ఎస్‌ది

**● ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి మిథున్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 3 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పథకాలతో చేపట్టిన పనులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసిందంటూ ఇక్కడి నేతలు ప్రచారం చేసుకుంటున్నారని బిజెపి మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి ఆధ్వర్యంలో కోడూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ, మరుగుదొడ్లు, రోడ్లు, రైతు వేదికలు, రహదారులు ఇలా ఎన్నో పథకాలు కేంద్రం నిధులతో చేపడుతున్నారని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పట్టారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు, నాయకులకు మిథున్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

